సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలి

- ప్రతి శుక్రవారం డ్రైడేగా మార్చాలి
- కలెక్టర్ బదావత్ సంతోశ్

నాగర్‌కర్నూల్, జూన్ 26: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగీ, మలేరియా నివరణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా మార్చాలని కలెక్టర్ బదావత్ సంతోశ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్‌తో కలిసి సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగీ, మలేరియా, టైఫయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ఈ సమయంలో దోమలు, ఈగలు, వైరస్ బ్యాక్టీరియా వ్యాప్తి చెంది సీజన్ వ్యాధులు ప్రబలే బెడద ఎక్కువగా ప్రజలపై ప్రతాపం చూపుతాయన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే టైఫాయిడ్, మలేరియా, డెంగీ, డయేరియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను నిరోధించవచ్చన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పారిశుధ్య కార్మికులు, వైద్య, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశలు ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి, వారి ఇంటి పరిసరాలను పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్యం పనులు నిర్వహిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో డీపీవో కృష్ణ, డీఆర్డీఏ చిన్న ఓబులేశ్, అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో సమస్యలు లేకుండా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 26 : రానున్న వర్షాకాలంలో పట్టణంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులను డెవలప్‌మెంట్ వర్క్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, మేనేజర్ యాదయ్య, ఉన్నారు.

ఉద్యోగ విరమణ తప్పదు

బిజినేపల్లి, జూన్ 26 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సర్వసాధారణమని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వట్టెం పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోసైన్స్ ఉపాధ్యాయుడైన ఈర్ల వెంకటయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య విధి నిర్వహణతో పాఠశాలకు మంచిపేరు తీసుకొచ్చారని కొనియాడారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమం లో తిరుపతిరెడ్డి, రామకృష్ణ, భీమయ్య, రాము, లోక్‌కృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కలెక్టర్‌కు వినతి అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

నాగర్‌కర్నూల్, జూన్ 26: జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మున్సిపల్‌వర్కర్స్ యూనియ న్ జిల్లా అధ్యక్షుడు వెం కట్రాములు మాట్లా డు తూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇ వ్వాలని కోరారు.

కార్యక్రమంలో ఆయా సం ఘాల నాయకులు ఆంజనేయులు, శ్రీను, రామయ్య, ఈశ్వర్, అశోక్, మల్లేశ్, కు ర్మయ్య, లింగస్వామి, చిట్టెమ్మ, బాలస్వా మి, సైదులు, వేమయ్య, బాలరాజు, సు ల్తాన్, గణేశ్, రాజు, లక్ష్మయ్య, శాంతయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

- ఎంపీపీ శ్రీదేవి

తాడూరు, జూన్ 26 : మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ కూడా మురుగునీరు వర్షపు నీరు నిల్వగా ఉండకుండా వాటిని పారదోలే విధంగా గ్రామ ప్రత్యేకాధికారులు, గ్రామ కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. రక్షిత మం చినీటి ట్యాంక్‌ను వారానికోసారి శు భ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ వాడాలని, మురుగు కాలువలను శుభ్రం చే యాలన్నారు.

విద్యార్థులకు విద్యా పరంగా అవసరమయ్యే సర్టిఫికెట్ల విషయంలో రె వెన్యూ అధికారులు సకాలంలో సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, వైస్ ఎం పీపీ శివలీల, ఎంపీడీవో జ్యోతి పరోసియా, వ్యవసాయాధికారి సాయిరమేశ్, ఏఈ శ్రీరాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమంత్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గురువుకు సరస్వతివెండి విగ్రహం బహూకరణ

సింగోటం దంపతులకు వెండి విగ్రహాన్ని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అచ్చంపేటరూరల్, జూన్ 26 : మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో 1994–1995 ఏడో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువుకు సరస్వతివెండి విగ్రహాన్ని బహూకరించారు. తమకు విద్య బుద్ధులు నేర్పి సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దిన సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడు సింగోటం ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం ఉప్పునుంతల మండలం వెల్టూర్ స్టేజీ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో సింగోటం దంపతులకు వెండి విగ్రహాన్ని బహుకరించి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన మరో ఉపాధ్యాయుడు నరేందర్‌రెడ్డిని అచ్చంపేటలోని అతని నివాసంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాత్రావత్ చీను నాయక్, వీరయ్య, వెంకటయ్య, బాబు, విజయశంకర్, నవీన్, శ్రీరాం, తిరుపతయ్య, గణేశ్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాలతో జీవితం అంధకారం

నాగర్‌కర్నూల్‌లో అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు, విద్యార్థులు

- డ్రగ్స్ అనర్థాలను విద్యార్థులకు వివరించాలి
- కలెక్టర్ సంతోశ్, ఎమ్మెల్యే కశిరెడ్డి

నాగర్‌కర్నూల్, జూన్ 26 : తమ పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంతోశ్ సూచించారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్, జిల్లా సంక్షేమ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఎస్పీ గైక్వాడ్‌వైభవ్ రఘునాథ్, అదనపు ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి కలెక్టర్ సంతోశ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వాడకం అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ మనందరి బాధ్యత అని, డ్రగ్స్‌తో స్నేహం చేయొద్దని, ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం అనే నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, ఎస్పీలు మాట్లాడారు. తమ పిల్లలుమాదక ద్రవ్యాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సిగరేట్, గుట్కా, పాన్‌మసాలా, గంజాయి వంటి వాటి జోలికి పోవద్దని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, మహిళా శిశు సంక్షేమాధికారి రాజేశ్వరి, డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, నోడల్ అధికారి వెంకటరమణ, డీఎస్పీ శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది, సఖి కోఆర్డినేటర్ సునీత, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిస కావొద్దు :

కల్వకుర్తి, జూన్ 26 : డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. అంతర్జాతీయడ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డ్రగ్స్ అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పాలమూరు చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కాగా ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, సీఐ నాగార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం..

అచ్చంపేటటౌన్, జూన్ 26 : అచ్చంపేట పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం అచ్చంపేట ఆర్డీవో మాధవి విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా, చెడు పోకడలకు స్వస్తి పలికితే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నవారమవుతారని తెలిపారు. అనంతరం అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీ నివాసులు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో రా ష్ట్ర, దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో అవసరమ ని తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట సీఐ రవీందర్, ఎస్సై రాము, వైద్య సిబ్బంది అశోక్ ప్రసాద్, పోలీసు సిబ్బం ది పాల్గొన్నారు. కాగా సిద్దాపూ ర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఐనోల్ గిరిజన బాలికల పాఠశాలలో డ్రగ్స్ నివారణపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ వాణిసరళ, ఏఎస్సై నర్సింహారెడ్డి, హరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

అచ్చంపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జూన్ 26 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట ఎస్సై వీరమల్లు నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, జూలై 26 : మండలంలోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై లెనిన్ సూచించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ చేపట్టారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జూన్ 26 : పెద్దకొత్తపల్లిలో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీశ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కల్యాణ్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జూన్ 26 : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ఎస్సై రామన్‌గౌడ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామన్ గౌడ్, కోట్ల సురేందర్ పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, జూన్ 26: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డ్రైవర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై నాగశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మద్దిలేటి, అంజి, రవి పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, జూన్ 26 : పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

వంగూరు, జూన్ 26 : మత్తు పదార్థాలకు దూరంగా వుంటేనే యువతకు మంచి భవిష్యత్తు వుంటుందని ఎస్సై మహేందర్ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు.

డ్రగ్స్‌కు బానిస కావొద్దు

వెల్దండ, జూన్ 26 : డ్రగ్స్‌కు యువత బానిస కావొద్దని ఏఎస్సై శ్రీనివాసులు అన్నారు. బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, జూన్ 26 : మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని పోలీసుశాఖ కోడేరులో కళాశాల విద్యార్థులచే బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోడేరు ఎస్సై కురుమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్సై ఖయ్యూం పాల్గొన్నారు.

అమ్రాబాద్ డిగ్రీ కళాశాలలో వివరిస్తున్న అధికారులు

పెద్దకొత్తపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అచ్చంపేట ర్యాలీలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

వెల్దండలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

వంగూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై మహేందర్

కోడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు విద్యార్థులు

బిజినేపల్లిలో అవగాహన ర్యాలీ చేపట్టిన విద్యార్థులు

ఉప్పునుంతలలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై లెనిన్

దోమలపెంటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

వెల్దండలో పాఠశాలను బంద్ చేయిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

కల్వకుర్తి రూరల్, జూన్ 26 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ బుధవారం విజయవంతమైంది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ విద్యాసంస్థలకు బంద్ ప్రకటించడంతో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఏబీవీపీ నాయకులు అన్నారు. చాలా పాఠశాలల్లో వసతులు సరైన విధంగా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి వారి ఉన్నతికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏబీవీపీ బంద్ ప్రశాంతం

వెల్దండ, జూన్ 26 : ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కివంశీ గౌడ్ అన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం లో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం ఏబీవీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని బం డ్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఎమేష్, హరీష్, అల్లాజీ తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జూన్ 26 : మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కోరతను వెంటనే పరిష్కరించాలని, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసివేయించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ వెంకటేశ్, విజయ్, రాకేశ్, పవన్, సాయి, సత్యం, రామకృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

సార్లపల్లి పాఠశాలలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న ఎంఈవో

అమ్రాబాద్, జూన్ 26 : మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో బాలకిషన్ అన్నారు. బుధవారం ఆయన అమ్రాబాద్ మండలంలోని వటువర్లపల్లి, కుడిచింతలబయలు, సార్లపల్లి గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యారులకు మెరుగైన విద్యను బోధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, రామకృష్ణ, తేజశ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాంబాబునాయక్

అమ్రాబాద్, జూన్ 26 : పదర మండలం వంకేశ్వరం గ్రామంలో బుధవారం జెడ్పీటీసీ రాంబాబునాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. జెడ్పీటీసీ నిధుల ద్వారా మంజూరైన రూ.7.5లక్షలతో గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామంలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

వెల్దండ, జూన్ 26 : నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ఎంపీపీ అధ్యక్షతన ప్రారంభమయ్యే సమావేశంలో ఎంపీటీసీ సభ్యులకు పదవీ విరమణ సన్మానం చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్నిశాఖల అధికారులు, అందరూ సభ్యులు , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

వెల్టూర్‌లో గ్రామసభ

ఉప్పునుంతల, జూన్ 26 : మండలంలోని వెల్టూర్‌లో బుధవారం ప్రత్యేక ఆఫీసర్ ఎంపీడీవో బాలచంద్ర సృజన అధ్యక్షతన అభివృద్ధి పనులపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో పలు తీర్మానాలు చేసి గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా వెల్టూర్ గేట్‌పై ఉన్న భూమిపై పూర్తి విచారణ చేపట్టాలని, కబ్జాకు గురైన భూమిని గ్రామపంచాయతీకి స్వాధీనం చేయాలన్నారు. గ్రామంలో కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని, సీసీ రోడ్లు వేయాలని, ప్రాథమిక వైద్యశాలకు ప్రహారిని నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, జూన్ 26: ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడి మండలంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన శివ(17) బుధవారం మృతి చెందాడు. ట్రాక్టర్‌ను పొలం నుంచి ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ముగిసిన శిక్షణ

అచ్చంపేటలో కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో దమయంతి

అచ్చంపేటరూరల్, జూన్ 26 : మండలంలోని రంగాపూర్ రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజులుగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. అంగన్‌వాడీలో ఫ్రీస్కూల్ ద్వారా చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ టీచర్లకు రెండో బ్యాచ్ శిక్షణను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీవో దమయంతి హాజరై మాట్లాడుతూ అం గన్‌వాడీ టీచర్లు తెలంగాణ ప్రభుత్వం ప్రియదర్శిని కరదీపిక ద్వారా 'పూర్వ బాల్యదశ పిల్లల సమగ్ర అభివృద్ధి' అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్రీస్కూల్‌ను చురుకుగా నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో కమల, సూపర్‌వైజర్లు రాజేంద్ర, సునీత, పద్మ, బీసీ ప్రదీప్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పూర్వప్రాథమిక విద్యపై అంగన్‌వాడీలకు శిక్షణ

పెంట్లవెల్లి, జూన్ 26 : పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీ టీచర్లకు కొల్లాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ట్రైనర్లు అనంతలక్ష్మి, భాగ్యలక్ష్మి కొల్లాపూర్, సింగోటం, పెంట్లవెల్లి కేంద్రాలకు సంబంధించిన అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దుర్గ, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శివకుమార్, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.